## ఉగాది నుండి అమల్లోకి భూ భారతి చట్టం..




5

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 18 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# రైతుల సంక్షేమమే జిల్లా మార్కెటింగ్ శాఖ లక్ష్యం...

- డీఎంఓ ఎంఏ అలీ
- జిల్లాలో 21,681 మంది రైతులకు సీసీఐ ద్వారా సేవలు
- ఎజెన్సీలోని మార్కెట్ లలో నిబంధనల ప్రకారమే కొనుగోళ్ళు
- ట్రేడర్ల లైసెన్స్ రద్దు చేసే అధికారం మా పరిధిలో లేదు
- ఆరోపణలపై వివరణ ఇచ్చిన డీఎంఓ అలీం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రైతుల సంక్షేమమే జిల్లా మార్కెటింగ్ శాఖ లక్ష్యమని, రైతులకు మద్దతు ధర దక్కేలా అన్ని సందర్భాలలో కృషి చేస్తున్నామని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం ఏ అలీం వివరణ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ మార్కెట్లలో జరుగుతున్న లావాదేవీలకు సంబంధించి ఎల్ హెచ్ పి ఎస్, గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు వివిధ ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఈ మేరకు సోమవారం డిఎంఓ ఎం ఏ అలీం స్పందించి వివరణ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏన్కూరు ప్రకటిత ప్రాంతంలో ఏన్కూరు మరియు జూలూరుపాడు రెండు మిగతా 2లో..

## బీజేపీ సంచలన నిర్ణయం..

- కమల దళపతిగా 'నెల్లూరి'
- ఖమ్మం బీజేపీకి యువ రక్తం
- ఉత్కంఠకు తెరదించిన అధిష్టానం
- ఆశావాహుల పోటీకి తెరపడింది
- సీనియర్లను పక్కకు నెట్టి తెరపైకి కోటేశ్వర రావు
- కమల సేనలో కొత్త వ్యూహకర్త

4





## రాముడి పేరుతో రాజకీయం చేస్తారు..

- కానీ రామ క్షేత్రాన్ని పట్టించుకోరు..!
- రాజ్యసభలో రైల్వే సమస్యలపై ధ్వజమెత్తిన ఎంపీ రవిచంద్ర

5

## రెవిన్యూ ఉద్యోగుల ఆత్మబంధువు లచ్చిరెడ్డి...

- టీవీఆర్ డబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు
- గత ప్రభుత్వంలో సర్వం కోల్పోయాం...
- త్వరలో 5000 మందితో ప్రభుత్వానికి కృతజ్ఞతా సభ
- వీఆర్వోల ల సర్వీస్ సమస్యలు పరిష్కరించాలి
- టీజీ ఉద్యోగుల జేఏసీ నేతలకు గజమాలతో సత్కారం

3



## సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు జిల్లా ప్రజలకా?.. జిల్లా మంత్రులకా.?



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

ది:17/03/2025 నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ కారేపల్లి కొమరం భీం సర్కిల్‌లో సమావేశం ఏర్పాటు చేసిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలంగాణ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు మాట్లాడుతూ......భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వలన పినపాక,కొత్తగూడెం,ఇల్లందు, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆశపడ్డరు కానీ వారి ఆశ నిర్వీర్యం చేస్తూ,ఏజెన్సీ ప్రాంతానికి చుక్క నీరు కూడా ఇవ్వకుండా తెలంగాణ పాలక ప్రభుత్వం ఈ ప్రాంత నీళ్ళను తరలిస్తూ ఖమ్మం లోని పొంగులేటి భూములకు,సత్తుపల్లి లోని తుమ్మల భూములకు మరియు మధిర లోని భట్టి భూములకు నీళ్ళను తరలిస్తున్నారు తప్ప మా ఆదివాసి ప్రాంత భూములకు కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు.దఈ ప్రాంత హక్కుల ను కాపాడవలసిన ఇల్లందు పినపాక భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఆదివాసుల రక్షణ మాట్లాడకపోగా ప్రభుత్వానికి వత్తాసు పలికే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. కాలువలు తవ్వినా భూమి మనది.... కాని ఒక్క బొట్టు నీటి చుక్క ముట్టలేని మన జిల్లా ప్రజల పరిస్థితి..... ఇవాళ మంత్రుల ఇలాకాలు అయిన ఖమ్మం. సత్తుపల్లి. మధిర. లకు తరలించడం మన జిల్లా రైతంగాన్ని విస్మరించినట్లే.... జిల్లా లొ నలుగురు ఆదివాసీ mlaలు ఉండి ఒక్క బొట్టు నీటి చుక్క వారి నియోజక వర్గాలకు తరలించకపోవడం పెత్తందారి వ్యస్థకు తల ఒగ్గిన రీతి కనిపిస్తుంది.... కొత్తగూడెం mla శ్రీ కూనంనేని సంబశివారావు గారు మా జిల్లా కి సీత రామ నీళ్లు ఇవ్వాలి అని మంత్రుల ముందు ఎంతో నిబ్బరంగా డిమాండ్ చేసిన మన %ఎశ్రీఖ% లు స్పందించకపోవడం మన అణిచివేతకు పునాదులు బలపడ్డట్టే అని ఆవేదన వ్యక్తం చేశారు..... శివరాకరుణ సీత రాములు కుడా మా భద్రాద్రి జిల్లా వాస్తవ్యులే కాని వారి పేరుమీద ప్రాజెక్టు కట్టి మా గోంతే ఎండగొట్టటం ఇది సహించిదే లేదు మన జిల్లా రైతులందరి నీళ్లు అందె వరకు MLA కార్యాలయాలు ముట్టడిస్తాం అని హెచ్చరించారు.

## తెలుగు విశ్వ విద్యాలయానికి... పొట్టి శ్రీరాములు పేరును పునరుద్ధించాలి

- **ఆర్.జె.సి. కృష్ణ**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం ఆర్.జె.సి., కళాశాల ఆవణలో 3 టౌన్ కార్పోరేటర్స్ మరియు ఇతర ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల సందర్భములో వారి పేరును తొలగించి ఆర్యవైశులను అవమాన పరిచారని తెలియజేసారు. ఆంధ్రుల పేరు మీద ఉన్న పార్కులు మరియు స్టేడియంల పేర్లను మార్చగలరా, ట్యాంక్బండ్పై ఉన్న ఆంధ్రుల విగ్రహాలను తొలగించగలరా అని ప్రశ్నించారు. ఖమ్మంలో ఉన్న ఆర్యవైశుల మనోభావాలు దెబ్బతినేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తించిందని, ఇప్పటికైన ఈ తప్పును తెలుసుకొని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్స్ తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, రవి నాయక్, శ్రీకాంత్, పాపారావు, ముక్కాల రాజేష్, బోజడ్ల రామమోహన్, యాత్రా అప్పారావు, పసుమర్తి రామమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే జిల్లా మార్కెటింగ్ శాఖ లక్ష్యం...

(మొదటిపేజీ తరువాయి..)

మండలాలు కలవు. ఏన్కూర్ నందు మార్కెట్ యార్డ్ కలదు, కానీ జూలూరుపాడు మండల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నోటిఫైడ్ ఏరియా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏన్కూర్ లో మార్కెట్ యార్డ్ లేదు. సుమారుగా (15) సంవత్సరల క్రితం కొందరు గిరిజనేతరులు జూలూరుపాడు నందు రోడ్డు ఇరువైపుల షాపులు ఏర్పాటు చేసుకొని పత్తి కొనుగోలు లైసెన్స్ లేకుండా చేయడం జరిగింది. మార్కెట్ కమిటీ ఇట్టి విషయం గమనించి మొదటగా నలుగురికి (4) ట్రైడింగ్ లైసెన్స్ జారీ చేయడం జరిగింది. జూలూరుపాడు నందు పత్తి క్రయవిక్రయాలు 2017 సంవత్సరం వరకు మండల రెవెన్యూ అధికారులు చూపిన ప్రైవేట్ భూమిలో 2. 2018 న జీఓఎంఎస్ 58 2.27.12.2017 ఏ అండ్ సీ, మార్కెటింగ్ శాఖ ఉత్తర్వుల ద్వారా సంచాలకులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ చే (19) ఖరీదు లైసెన్సులు స్టేట్ వైస్ సింగిల్ ట్రేడింగ్ లైసెన్సు క్రింద జారీ చేయడం జరిగింది. మండల రెవెన్యూ అధికారులు చూపిన ప్రైవేట్ భూమి పత్తి క్రయవిక్రయాలు జరపడానికి జూలూరుపాడు మండలంలో మార్కెట్ కమిటీకి అందుబాటులో లేని కారణంగా 2018 సంవత్సరం నుండి పత్తి క్రయవిక్రయాలు కొరకు తాళ్ళూరి నవీన్ కుమార్ తండ్రి చలమయ్య జూలూరుపాడు వారి భూమిని (3.20) ఎకరాల ప్రైవేట్ భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఏన్కూరు లీజుకు తీసుకుని గిరిజన రైతుల మేలుకొరకు క్రయ విక్రయాలు జరపబడుతున్నాయి. జూలూరుపాడు మండలం లో జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం ఆదేశాలపై సర్వేనెంబర్ 199 నందు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని జూలూరుపాడు మార్కెట్ యార్డ్ నిర్మాణం కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏన్కూర్ కు 2019 సంవత్సరంలో ఇవ్వడం జరిగింది. జూలూరుపాడును వ్యవసాయ మార్కెట్ ఏన్కూర్ క్రింద సబ్ మార్కెట్ గా ఏర్పాటు చేయుటకు 2022 సంవత్సరంలో ప్రతిపాదనలను సంచాలకులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, హైదరాబాద్ కి పంపడం జరిగింది. జూలూరుపాడును వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏన్కూర్ నుండి విడదీసి నూతన మార్కెట్ గా ఏర్పాటు చేయడానికి జూన్ 2024 లో ప్రతిపాదనలను కూడా సంచాలకులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, హైదరాబాద్ కి పంపడం జరిగింది, కానీ ఇప్పటివరకు ఇట్టి విషయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏన్కూర్ ఇటువంటి ఆదేశాలు రాలేదు. కావున జూలూరుపాడు మండలం మరియు ఇతర మండలాల రైతుల ప్రయోజనార్థం గత సంవత్సరంల లో జరిగిన మాదిరిగానే ఈ సంవత్సరం 2024 కూడా వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఏన్కూరు ది.01.10.2024 నాడు రూ.30,000/- అడ్వాన్స్ గా తాళ్ళూరి నవీన్ కుమార్ తండ్రి చలమయ్య జూలూరుపాడు వారికి ముగ్గురు (3) సాక్షులు సమక్షంలో




జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎంఏ అలీం (ఫైల్ ఫోటో)

ఇవ్వడం జరిగింది మరియు భూ యజమానిని అగ్రిమెంటు పూర్తి చేయడానికి స్టాంపు పేపరు తీసుకురావాలని కోరడం జరిగింది. కానీ, భూ యజమాని ఆఫీసుకు తేది.11-11-2024న రోజున లీజు అగ్రిమెంటు పూర్తి చేయడానికి రావడం జరిగింది. లీజు అగ్రిమెంటు అడ్వాన్స్ అమౌంటు ఇచ్చిన తేదీ నుండి చేయడం జరిగింది. భద్రాచలం, చర్ల, టేకులపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు, పాల్వంచ, ఏన్కూర్ ప్రాంతాలకు చెందిన రైతులు తమ పత్తిని జులూరుపాడుకు తీసుకొచ్చి విక్రయిస్తుండగా పత్తి మార్కెటింగ్ సీజన్ లో దాదాపు రోజుకి సుమారుగా 4800 క్వింటాళ్ల పత్తిని 90 మంది రైతులు జూలూరుపాడులో విక్రయిస్తున్నారు. సంచాలకులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారు మంజూరు చేసిన లైసెన్స్ పొందిన 19 మంది వ్యాపారుస్తుల స్టేట్ వైడ్ సింగిల్ ట్రేడింగ్ లైసెన్స్ లు కలిగి ఉన్నారు. వీరు ప్రతి నెల మార్కెట్ కమిటికి కొనుగోలు నివేదికలు సమర్పించి, మార్కెట్ ఫీజు చెల్లిస్తారు. గత పది (10) సంవత్సరాల నుండి జూలూరుపాడుకు పత్తి రాబడులు మరియు మార్కెట్ ఫీజు వసూలు వివరాలు లెక్కలతొ వివరించారు. తదుపరి తమరికి తెలియజేయునది ఏమనగా, తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటిలు.. ఈ మార్కెట్ కమిటీలు సంచాలకులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ వారు మంజూరి చేసిన స్టేట్ వైడ్ సింగిల్ ట్రేడింగ్ లైసెన్స్ లతో ఇప్పటి వరకు పనిచేస్తున్నాయి. సంచాలకులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, హైదారబాద్ ద్వారా 27.12.2017 చేసుకున్న వ్యాపారులకు స్టేట్ వైడ్ సింగిల్ ట్రేడింగ్ లైసెన్స్ మంజూరు/ పునరుద్ధరణ కోసం సంచాలకులు, మార్కెటింగ్ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ కు అధికారం వుంది. మార్కెట్ రూల్స్ 1969 లోని రూల్ 52 లో పేర్కొన్న షరతుల ఉల్లంఘనలపై ట్రేడింగ్ లైసెన్స్ ను సస్పెండ్ చేయడానికి లేదా రద్దు చేయడానికి సంచాలకులు, మార్కెటింగ్ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ గారికి అధికారం కలదు. శ్రీ గుగులోత్ రాజేష్ నాయిక్, ఎల్ హెచ్ పీ ఎస్ గిరిజనేతరులు పొదిన ట్రేడింగ్ లైసెన్స్ లు రద్దు చేయాలనీ కోరిన దరఖాస్తు 08.11.2024 తగు చేర్యలు తీసుకోవలసినదిగా డీఎంఓ కార్యాలయం 180/2024-25/178 తేదీ.23.11.2025 లేఖ ద్వారా హైదారబాద్ కోరడమైనది. కార్యాలయం 1/59, 1/70, 1996 పీసా చట్టం ప్రకారము గిరిజనులకి చెందిన స్థిరాస్తి, గిరిజనలకు మాత్రమే బదిలీ/ లీజు చేయబడుతుందిని పీసా చట్టం చెపుతున్నపటికి, గిరిజన రైతుల మేలుకొరకు తాళ్ళూరి నవీన్ కుమార్ తండ్రి చలమయ్య జూలూరుపాడు గారి (3.20) ఎకరాల ప్రైవేట్ భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటి, ఏన్కూరు లీజుకు తీసుకుని క్రయ విక్రయాలు జరపబడుతున్నాయి. తదుపరి తెలియజేయునది ఏమనగా వ్యవసాయ ఉప్పాతుల ధరలు అంతర్జాతీయ మార్కెట్ల పై మరియు దేశీయ, అంతర్జాతీయ ఎగుమతులపై ఆధారపడి హేచ్చుతగులకు గురువుతాయి. ప్రస్తుత సీజన్లో అనగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 24-25 సంవత్సరంలో పత్తి మరియు చిల్లి ధరలు గత సంవత్సరంతో పోల్చితే తక్కువగా ఉన్నాయి. అందువలన ఖమ్మం జిల్లాలో (09) పత్తి కొనుగోలు కేంద్రాలు సీసీఐ ద్వారా ఏర్పాటు చేసి రైతులు పత్తిని ఎంఎస్పీ ధరకే అమ్ముకునే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఇప్పటివరకు ఖమ్మం జిల్లా నందు 21,681 మంది రైతులు సీసీఐకి పత్తిని అమ్ముకొని కనీస మద్దతు ధర పొందడం జరిగింది. సిపిఐ కి పత్తి అమ్ముకోవాలి అంటే రైతు యొక్క పంట నమోదు వివరాలు సి.సి.ఐ. సాఫ్ట్వేర్ నందు అందుబాటులో ఉండాలి మరియు రైతు నేరుగా పత్తి కొనుగోలు కేంద్రానికి వచ్చి తన యొక్క ఆధార్ నెంబర్ మరియు బయోమెట్రిక్ వివరాలను సరిచూసిన తర్వాత మాత్రమే సీసీఐకి పత్తి అమ్ముకునే అవకాశం ఉంది కావున మిల్లు వాళ్ళు రైతుల దగ్గర తక్కువ ధరకు పత్తిని కొని తిరిగి సీసీఐకు అమ్ముతున్నారు అనడంలో ఇటువంటి సత్యం లేదు. ఎందుకనగా రైతుల ఆధార నెంబర్ కు అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు సీసీఐ ద్వారా నేరుగా వారి బ్యాంకు అకౌంట్లో డబ్బులు జమ చేయబడును. తదుపరి తెలియజేయునది ఏమనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ లలో నూతన అభివృద్ధి పనులు మరియు మెయింటెనెన్స్ పనులు చేపట్టడానికి మార్కెటింగ్ శాఖ నందు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ విభాగము డీఈఈ (ఏఎం) కలదు, మార్కెట్ యార్డ్ లో జరిగే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఇంజనీరింగ్ విభాగం వారు టెండర్ ద్వారా అందరికంటే తక్కువ ధర కోట్ చేసిన సివిల్ కాంట్రాక్టర్లచే పనులు జరిపించాబడును మరియు ఇంజనీరింగ్ విభాగము వారు తెలిపిన విధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలు కాంట్రాక్టర్ కు పేమెంట్ చేయడం జరుగుతుంది, ఇట్టి విషయంలో డి ఎం ఓ కు ఎటువంటి సంబంధము ఉండదని డీఎంఓ ఎంఏ అలీం స్పష్టం చేశారు.

# రెవిన్యూ ఉద్యోగుల ఆత్మబంధువు లచ్చిరెడ్డి...

- టీవీఆర్ డబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు
- గత ప్రభుత్వంలో సర్వం కోల్పోయాం...
- త్వరలో 5000 మందితో ప్రభుత్వానికి కృతజ్ఞతా సభ
- వీఆర్వోల ల సర్వీస్ సమస్యలు పరిష్కరించాలి
- టీజీ ఉద్యోగుల జేఏసీ నేతలకు గజమాలతో సత్కారం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రెవెన్యూ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా కృషి చేస్తూ పూర్వ వీఆర్వోలను రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకురావడంలో నేటి ప్రభుత్వ పెద్దలతో చర్చించి ఒప్పించడంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి రెవెన్యూ ఉద్యోగుల ఆత్మబంధువు అని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గారికి ఉపేంద్ర రావు కొనియాడారు. స్థానిక హైదరాబాద్ లోని సీసీఎల్ఏ కార్యాలయం ఆవరణంలోని టీజీఈ జేఏసీ మీటింగ్ హాల్లో సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు టీవీఆర్ డబ్ల్యూఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గారికె ఉపేంద్రరావుమాట్లాడుతూ... పూర్వ వీఆర్వోలను రెవెన్యూ తీసుకోవడం పూర్వవైభవాన్ని కల్పించడం, ప్రభుత్వం పూర్వ వీఆర్వోలకు చేసిన న్యాయాన్ని, మేలును మర్చిపోమని త్వరలోనే 5000 మంది వీఆర్వోలతో ప్రభుత్వానికి కృతజ్ఞత సభ నిర్వహించి తమ రుణం తీర్చుకుంటామని గరికె ఉపేంద్ర రావు అన్నారు. వీఆర్వోల ల సర్వీస్ రూల్స్, ఉద్యోగ హక్కులు, మానవ హక్కులను సైతం కాలరాస్తూ 2014 నుంచి 2024 వరకు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వారు ఉద్యోగుల కు ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు తీసుకున్న అశాస్త్రీయమైన నిర్ణయాల వలన, కుట్రపూరితంగా తీసుకున్న నిర్ణయాల వలన రైతులకు, వీఆర్వోల కు తీవ్ర నష్టం జరిగిన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు అత్యంత చేరువుగా ఉండి,




ప్రజా సంక్షేమంలో... ప్రజాభివృద్ధిలో... అత్యంత కీలక భూమిక పోషించే రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేస్తూ... ప్రజాభివృద్ధికి విఘాతం కలిగించే నిర్ణయాలు చేసినారు... వీఆర్వో వ్యవస్థ రద్దు చేసి ఎటువంటి ప్రత్యామ్నాయం కుండానే 70 లక్షల మంది రైతులలో 50 లక్షల మంది భూ బాధితులుగా చేసి... 9లక్షల 40 వేల మంది రైతులు చిన్న సన్నకారు, హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల రైతుల హక్కులను కాలు రాసి... 18 లక్షల మంది రైతుల స్వల్పకాలిక సమస్యలు కూడా పరిష్కారం చేయక పోతే రైతులు వారి హక్కులను కోల్పోయి ప్రభుత్వ సహాయం అందక తీవ్ర నష్టాన్ని అనుభవించారని గుర్తు చేశారు.. ఉద్యోగులమైన మమ్ములను అవమానించి. సమాజంలో అగౌరవ పాలు చేసి... మా ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి... ఓట్లు దండుకోవాలని కుయుక్తులు పన్నిన నియంత పాలనలో...మా సర్వీస్ ప్రొటక్షన్ కోల్పోయాము... మా పే ప్రొటక్షన్ కోల్పోయాము... మమ్ములను డీగ్రేట్ చేస్తూ అటెండర్, కామాటి, వాచ్మెన్, స్లీపర్, మహిళా జీబు డ్రైవర్, రికార్డు కీపర్...ఇలా దిగువ స్థాయి పోస్టులలో బలవంతపు సర్దుబాటు చేయడం వలన మా సర్వీస్ అంతా గాలిలో ఉండిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలకు పైగా గ్రామస్థాయిలో రెవెన్యూ విధులు నిర్వహించిన మాకు పదోన్నతులు రాకుండా పోయాయి... సర్వీస్ మొత్తం జీరో అయిపోయినది... సర్వీస్ క్రమబద్ధీకరణ చేయలేదు... ప్రొఫెషన్ డిక్లరేషన్ చేయడం లేదు... రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదు... పెండింగ్ బిల్లులు చేయడం లేదు... మరి బాధాకరమైన అంశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జీసీసీ సంస్థలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వోలను పెట్రోల్ బంక్ పంపు ఆపరేటర్లుగా... సేల్స్ మెన్ గా... ధాన్యం కొనుగోలుదారులుగా... విధులు నిర్వహింప చేస్తూ గత 30 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం వలన వారు ఆర్థికంగా, మానసికంగా కృంగిపోయినారు,,, బాధలు తట్టుకోలేక ఇద్దరు ఉద్యోగులు అకాల మరణం చెందటం శోచనీయం, బాధాకరం, అన్నారు.

**నేటి ప్రభుత్వంలో పూర్వం వైభవం దిశగా వీఆర్వోలు..**

నేటి ప్రజా ప్రభుత్వం తిరిగి రెవెన్యూ వ్యవస్థని బలోపేతం చేస్తూ... 70 లక్షల మంది రైతుల హక్కులు కాపాడుతూ... గ్రామస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం...ఆర్ డీఓ, సంయుక్త కలెక్టర్ స్థాయిలలో కోర్టుల నిర్వహణ... ఆభాది భూములకు హక్కులు కల్పించుట... ప్రభుత్వ భూముల పరిరక్షణ.,. సమస్త భూముల సమగ్ర సర్వే.... న్యాయమైన సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయుటకు పరిష్కారం చేయుటకు భూభారతి 2025 ఆర్వార్ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా...

గ్రామ రెవెన్యూ వ్యవస్థని బలోపేతం చేస్తూ... 10954 పరిపాలన అధికారులను నియమించడం... ప్రజా సమస్యలు, రైతుల భూ సమస్యలు పరిష్కరించుటలో... ప్రభుత్వ భూముల పరిరక్షణలో... ప్రజా సంక్షేమం... ప్రజాభివృద్ధి లో... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనలో గ్రామ పరిపాలన అధికారుల యొక్క విశిష్టతను గుర్తించడం ప్రజా ప్రభుత్వ యొక్క చిత్తశుద్ధిని అభినందించాల్సిందేనని గరికె ఉపేంద్ర రావు అన్నారు.

**రెవిన్యూ ఉద్యోగుల ఆత్మబంధువు లచ్చిరెడ్డి**

గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో 10,954 గ్రామ పరిపాలనాధికారులను నియమించుటలో... పూర్వ విఆర్వోలకు ఆప్షన్ ఇప్పించి తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకొని...

గ్రామస్థాయి నుంచి డిప్యూటీ కలెక్టర్ ల వరకుక్యాడర్ స్ట్రెంత్ పెంచి పదోన్నతులు ఇప్పించుటలో... రెవెన్యూ శాఖ పునర్నిర్మాణం లో... నూతన రెవెన్యూ చట్టం భూభారతి 2025, ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించుట్లో విశేషమైన కృషి చేసిన రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిపని టీవీఆర్ డబ్ల్యూ ఏ రాష్ట్ర కమిటీ ఘనంగా సన్మానించింది. డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ, తహసిల్దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీ నరసింహులు, అసోసియేట్ అధ్యక్షులు చంద్రయ్య, కోశాధికారి కోనబోయిన ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గం అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఖమ్మం మధ్య గేటు వద్ద అండర్ పాస్‌కు రైల్వే మంత్రి హామి

- ఎంపీ రవిచంద్ర వినతికి సానుకూల స్పందన

**న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని రైల్వే మధ్య గేటు సమస్యకు శాశ్వత పరిష్కారానికి హామీ లభించింది. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం పార్లమెంటులో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసారు. మధ్య గేటు ప్రాధాన్యత, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, రెండు పట్టణ ప్రాంతాల కలయిక తదితర అంశాలపై ఆయన రైల్వే మంత్రికి సోదాహరణంగా వివరించారు. ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన మంత్రి మధ్య గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణం పై సాధ్యాసాధ్యలను పరిశీలించాలని రైల్వే ఉన్నతాధికారులకు సూచించారు. ఖమ్మం మధ్య



గేటు సమస్య పై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రైల్వే శాఖ పై రాజ్యసభలో జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర మధ్య గేటు సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. కమాన్ బజార్, గాంధీ చౌక్ ప్రాంతాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలకు ప్రధాన మార్గమైన ఈ గేటు గడిచిన నాలుగు నెలలుగా మూసి ఉంచడం వల్ల వ్యాపార లావాదేవీలు స్థంబించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు వేగం పెంచి. తక్షణమే మధ్య గేటు ను వినియోగంలోకి తేవాలని కోరారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అక్కడ ఆర్వోబీ లేదా అండర్ బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించాలని ఎంపీ రవిచంద్ర పార్లమెంట్ లో రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకం ఓ వరం..

- గిరిజన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి ......
- గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద గిరిజన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని ఖమ్మం గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద గిరిజన నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ గిరిజన యువత %ట్ట్రజూం:%/స్త్రశీఎఎంఅవష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు కలెక్టరేట్ లోని ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సిపిఐ(ఎం) యువజన నాయకులు సంక్రాంతి సతీష్ మృతి

- నివాళులు అర్పించిన సిపిఐ(ఎం) నేతలు



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు, యువజన నాయకులు సంక్రాంతి సతీష్ ఇటీవల అకాల మరణం చెందారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలోని వారి స్వగృహంలో దశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అమరజీవి కామ్రేడ్ సంక్రాంతి సతీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. విరి తోపాటు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, పార్టీ నాయకులు దొడ్డపనేని కృష్ణార్జునరావు, మచ్చా మణి, బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, గుమ్మా నరసింహారావు, కామినేని రవి, షేక్ నాగుల్ పాషా, సంక్రాంతి పురుషోత్తమరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి చంద్రశేఖర్, చింతనిప్పు కృష్ణారావు, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటి, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రఘునాథపాలెం మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల మంచుకొండ నందు పదవ తరగతి విద్యార్థులకు జరిగిన వీడ్కోలు సమావేశంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పరిశ పుల్లయ్య పరీక్షా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. పదవతరగతి విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరినారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు ఆరు కరుణ కుమారి అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు భానుమతి, అంజన్ రాజు, శ్రీనివాస రావు, సుజాత, శ్రీనివాస రావు గారు, నజీమా, రంజాన్ అలీ, రామారావు, రాజేశ్వరి, రాధా చరిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపినారు మరియు పరిశ సితారత్నం చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## 20న వైరాలో జిల్లా రైతు సభ..

- జయప్రదం చేయండి....అడపా



ఖమ్మం వ్యవసాయం, కెరటం

మార్చ్ 20వ తారీకు ఉదయం 9 గంటలకు వైరా కమ్మవారి కల్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా 21 మహాసభలను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ నాయకులు అడపా రామకోటయ్య పిలుపునిచ్చారు వైరాలో రామకృష్ణ అధ్యక్షతన జరిగిన జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి రైతుల చైతన్యంతో పోరాటాలకు సమయుత్వం చేయనున్నట్టు వారు తెలిపారు పంటలు రుణమాఫీ రైతు భరోసా సంపూర్ణంగా అమలు చేసి రైతుల విశ్వాసాన్ని చాటాలని ప్రభుత్వానికి సూచించారు మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేసి దళారీల చేతిలో బలికాకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సమావేశంలో జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు యామాల గోపాలరావు దొబ్బల కృష్ణ కొండ రామకృష్ణ నల్లమోతు నల్లమోతు నరసరావు బందారుపల్లి ముత్తయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ సంచలన నిర్ణయం..

- కమల దళపతిగా 'నెల్లూరి'
- ఖమ్మం బీజేపీకి యువ రక్తం
- ఉత్కంఠకు తెరదించిన అధిష్ఠానం
- ఆశావాహుల పోటీకి తెరపడింది
- సీనియర్లను పక్కకు నెట్టి తెరపైకి కోటేశ్వర రావు
- కమల సేనలో కొత్త వ్యూహకర్త

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో కీలక మార్పులకు వేదికగా మారుతున్న ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన వ్యూహాన్ని పూర్తిగా మార్చేసింది. బలమైన నేతల కలయిక, ప్రజా సంబంధాలు, వ్యూహాత్మక రాజకీయ వ్యవస్థతో పాటు జిల్లాలో పార్టీ పట్టు సాధించాలనే లక్ష్యంతో అధిష్ఠానం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో నెల్లూరు కోటేశ్వరరావు ఖమ్మం బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎంపిక కావడం, రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. అసలు ఈ మార్పును పార్టీ అధిష్ఠానం గత ఏడాది నుంచే పరిశీలిస్తోంది. అయితే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమీపిస్తున్న వేళ పాత నాయకత్వాన్ని కొనసాగించడం అనివార్యమని భావించి నిర్ణయాన్ని వాయిదా వేసింది. కానీ ఇప్పుడు పార్టీని సమూలంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నూతన వ్యూహకర్తగా నెల్లూరికి పగ్గాలు అప్పగించింది.

**ఉత్కంఠకు తెరదించిన అధిష్ఠానం**

ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవికి అనేక మంది ఆశావాహులు పోటీకి దిగి, తుది నిర్ణయం వరకు ఉత్కంఠ కొనసాగింది. బీజేపీ శ్రేణుల్లో చివరి నిమిషం వరకు పలువురు నేతలు తమదైన వ్యూహాలతో అధిష్ఠానాన్ని ప్రభావితం చేయడానికి ప్రయత్నించారు. అయితే నెల్లూరి అనుభవం, క్షేత్రస్థాయిలో పోరాటం, ప్రజా మద్దతు వంటి అంశాలు ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని అధిష్ఠానం ఆయన్నే ఎంపిక చేసింది. నెల్లూరి ఎన్నిక ద్వారా బీజేపీ జిల్లాలో తన భవిష్యత్తు మార్గాన్ని స్పష్టంగా నిర్దేశించుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామస్థాయి నుంచి కార్యకర్తలను సమీకరించ గల నేతగా ఆయన్ను వర్ణిస్తున్నారు.



**బీజేపీ పటిష్ఠతకు వ్యూహాత్మక మార్పులు**

తెలంగాణలో బీజేపీని దృఢంగా నిలపాలంటే జిల్లాల్లో గట్టి నాయకత్వం అవసరం. ఈ నేపథ్యంలో ఖమ్మం అధ్యక్షుడిగా నెల్లూరిని ఎంపిక చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీ భవిష్యత్ వ్యూహాన్ని ముందుగా సిద్ధం చేసుకోవాలనే ఉద్దేశంతో అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది.

నెల్లూరి ఆర్ఎస్ఎస్ చరిత్ర నుంచి వచ్చిన వ్యక్తి. ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని క్రమశిక్షణతో కొనసాగిస్తూ, బీజేపీ గడ్డపై అనేక ఉద్యమాలకు పునాది వేశాడు. 2012లో ఆర్ఎస్ఎస్‌లో చేరి అనేక శిక్షణా కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఆయన, 2021–22 వరకు నిరంతరంగా పార్టీ కోసం పనిచేశారు.

**నెల్లూరి రాజకీయ ప్రస్థానం–ఉద్యమ నేతగా ఎదుగుదల**

2015–17: బీజేపీ మండల కో–కన్వీనర్
2017–22: ఖమ్మం జిల్లా విస్తారక బాధ్యతలు
2022: వైరా అసెంబ్లీ కన్వీనర్
2023: ప్రజా గోసా–బీజేపీ భరోసా బైక్ ర్యాలీ నిర్వహణ

పోడు భూముల ఉద్యమం వంటి ప్రజాసంబంధిత సమస్యలపై ఆయన పోరాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా ఆయన అనేక ఉద్యమాలకు నాంది పలికారు. దీంతో గ్రామీణ స్థాయిలోనే కాకుండా, పట్టణ రాజకీయాల్లోనూ ఆయన్ను బలమైన నేతగా గుర్తించేలా మారింది.

**భవిష్యత్ కార్యాచరణ–కమల విస్తరణకు శ్రీకారం**

నెల్లూరి నియామకంతో ఖమ్మం బీజేపీలో కొత్త శకపటానికి తెరలేచింది. గ్రామ స్థాయిలో బీజేపిని బలోపేతం చేయడమే కాకుండా, యువతను ఆకర్షించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇతర పార్టీల వ్యూహాలను ఛేదించి, కమల పతాకాన్ని ఖమ్మంలో మరింతగా ఎగరేయాలనే లక్ష్యంతో ఆయన తన కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. నెల్లూరి నాయకత్వంలో ఖమ్మం బీజేపీ ఎంతవరకు ముందుకుసాగగలదో కాలమే నిర్ణయించాలి. కానీ ఈ నియామకంతో బీజేపీ జిల్లాలో తన రాజకీయ బలం పెంచుకోవడానికి గట్టి అడుగులు వేస్తోంది. రాష్ట్ర స్థాయిలో పార్టీకి బలమైన ఆధిపత్యం సాధించాలంటే, ఖమ్మం లాంటి జిల్లాల్లో కమలం మరింతగా విస్తరించాల్సిందే. ఈ లక్ష్యంతోనే అధిష్ఠానం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

## లక్ష్మికి న్యాయం చేయాలని.. జడ్పీ సెంటర్‌లో మహిళల నిరసన

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బాధితురాలు లక్ష్మికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా పరిషత్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు నిరసన ప్రకటించారు. జిల్లా పరిషత్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించి , ప్ల కార్డులు చేబుని , లక్ష్మి కు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , కార్యదర్శి స్పందన , గౌరవ సలహాదారులు అమృత భవాని మాట్లాడుతూ రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ కు చెందిన లక్ష్మీ తన భర్త ప్రసాద్ తో కిరాణా షాపు నడుపుకుంటూ జీవిస్తుండగా , పువ్వాడ ఉదయ నగర్ కు చెందిన సంగ పంగా నరసింహారావు అనే వ్యక్తి మాయమాటలతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి లక్ష్మీను శారీరికంగా లొంగ తీసుకున్నా డని ఆరోపించారు. తన భర్త ప్రసాద్ తనను ఇంటి నుండి ఇంటి బహిష్కరించారని తెలిపారు. దీంతో లక్ష్మి నరసింహారావును కలిసి , తనను భార్యగా స్వీకరించి , ఏలుకోవాలని కోరగా నరసింహారావు .....పువ్వాడ ఉదయ నగర్ మాజీ సర్పంచ్ లలిత , కాంపాటి రవిలి లు లక్ష్మీ ను



బెదిరించారని విమర్శించారు. బాధితురాలు లక్ష్మి మాట్లాడుతూ మోసపూరిత మాటలతో నన్ను నమ్మించి , శారీరికంగా లోబర్చుకోని , బర్త ,పిల్లలకు దూరం చేసి , నా నుండి బంగారు ఆభరణాలు తీసుకోవటమే కాకుండా నా బంధువుల నుండి లక్ష రూపాయలు అప్పుగా తీసుకుని , నా దగ్గర గల లక్ష రూపాయలను కూడా చే బదులు గా తీసుకోవడమే కాకుండా నన్ను దూరం పెడుతున్నాడని ఆరోపించారు. నా పేరు పై ఉన్న భూమిని నా పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెప్పి , ఈ విషయంలో కూడా డబ్బులు తీసుకొని మోసానికి పాల్పడ్డాడని తెలిపారు. శ్రీశైలం కు తీసుకెళ్లి , సగపంగా నరసింహారావు నన్ను వివాహం చేసుకున్నాడని , కొంతకాలం ఖమ్మంలో నాతో కాపురం చేశాడని పేర్కొన్నారు. ప్రస్తుతం నా భర్త నన్ను బహిష్కరించడంతో ఇల్లు వాకిలి లేక నేను ఒంటరిగా ఉంటున్నానని నన్ను వివాహం ఆడి, కొంతకాలం నాతో ఇప్పుకాపురం చేసిన నరసింహారావు ఇప్పుడు దూరం పెట్టడం చేస్తున్నాడని , ఈ విషయంలో నాకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నరసింహారావు సోదరి లలిత పువ్వాడ ఉదయ నగర్ మాజీ సర్పంచ్ కాగా ఆమె భర్త కాంపాటి రవి టిఆర్ఎస్ నాయకుడు కావడంతో నన్ను తీవ్రమైన బెదిరింపులకు పాల్పడు తూ ఎక్కడెక్కడ కనబడితే అక్కడ నేను హెచ్చరికలు జారీ చేస్తున్నారని ఆంగ్ర వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షురాలు ప్రమీల, కే .లక్ష్మి , ప్రధాన కార్యదర్శి విజయ ,సహాయ కార్యదర్శి బి .జ్యోతి ,అధికార ప్రతినిధి త్రివేణి , నాయకులు కృష్ణవేణి, కవిత, విజయ ,నాగేంద్ర , లలిత భాయి , సుశీల ,ఝాన్సీ ,సుభద్ర ,దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నుండి అమల్లోకి భూ భారతి చట్టం..

- పూర్వ వీఆర్వోల సమస్యలన్నీ పరిష్కరించుకుంటాం...
- వీఆర్వోల రాష్ట్ర సదస్సులో టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి
- రెవెన్యూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణే మా ధ్యేయమని హామీ
- ప్రభుత్వం అండతో అన్ని హక్కులు సాధించుకుంటున్నాం... లచ్చిరెడ్డి




**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న భూభారతి చట్టం నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని వచ్చే ఉగాది పర్వదినం నుండి అమలులోకి తీసుకొస్తారనీ, ఆ తర్వాత ఆ చట్టాన్ని గ్రామస్థాయిలో పర్యవేక్షించేందుకు గ్రామ పరిపాలన అధికారులు బాధ్యతల్లోకి వస్తారని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. హైదరాబాద్ నాంపల్లి లోని సీసీఎల్ఏ కార్యాలయ ఆవరణంలో టీజీఈ జేఏసీ కార్యాలయంలో టీవీ అర్ ఓ డబ్ల్యు ఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను, గ్రామ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసం భూభారతి 2025, ఆర్ ఓ ఆర్ రూపకల్పనలో,... రెవెన్యూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ఎంతో కృషి చేస్తున్న... తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చి రెడ్డిని, డిప్యూటీ కలెక్టర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణని గజమాలలతో ఘనంగా సీసీఎల్ఏలో సోమవారం సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పాలన అధికారులుగా 10, 954 పోస్టులు మంజూరి అయ్యాయనీ, రెవెన్యూ శాఖలోకి వచ్చిన తర్వాత పూర్వ వీఆర్వోల సమస్యలన్ని కూడా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. భూ భారతి 2025, ఆర్ ఓ ఆర్ యాక్ట్ ఉగాది పండుగకు అమల్లోకి వస్తుందన్నారు. ఆ తర్వాత గ్రామ పాలనా అధికారులు గ్రామాల్లో బాధ్యతలలోకి వస్తారని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ నా ధ్యేయమని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ పాలనలో 25 వేల మంది రెవెన్యూ ఉద్యోగుల పోస్టులు రద్దయి, చెట్టుకొకరు పుట్టకొకరు చేయబడ్డారని లచ్చిరెడ్డి గుర్తు చేశారు. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడంతోనే కాక,11 వేల పోస్టులు క్రియేట్ చేయించుకోకలిగామని ప్రకటించారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టు 39 పోస్టుల నుండి 50 పోస్టులకి క్యాడర్ స్ట్రెంత్ పెంచుకోగలిగామని అన్నారు. 33 సెలెక్షన్ గ్రేడ్ పోస్టులు సాధించుకోగలిగామనీ, కొత్త డివిజన్లు, మండలాలలో 361 పోస్టులు మంజూరీ చేయించిన ఘనత మనదేనని ఉద్యోగుల హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. 330 కంప్యూటర్ ఆపరేటర్స్ కు నెలవారీ జీతాలు ఇప్పించుకోగలిగాము, ఆఫీస్ సభార్డినేట్ నుండి డిప్యూటీ కలెక్టర్స్ వరకు పదోన్నతులు ఇప్పించుకోగలిగామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా కోల్పోయిన హక్కులన్నీ కొద్దికాలంలోనే సాధించుకోవడంలో సఫలీకృతులం అయ్యామని ఉద్యోగులకు తెలిపారు. ఈ సందర్భంగా కె రామకృష్ణ మాట్లాడుతూ... ఆఫీస్ సబాడినేట్స్ నుంచి డిప్యూటీ కలెక్టర్స్ వరకు రెవెన్యూ శాఖలో పదోన్నతులు సాధించుకోవడం, 33 సెలెక్షన్ గ్రేట్ పోస్టు సాధించి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు 39 నుంచి 50కి పెంచుకోవడం, 11వేల గ్రామ పాలనాధికారుల పోస్టుల్ని ప్రభుత్వం ఆమోదింప చేయడానికి లచ్చి రెడ్డి నాయకత్వంలో సాధించుకోవడం శుభ పరిణామం అన్నారు. అస్తవ్యస్తమైన రెవెన్యూ శాఖను బలోపేతం చేసుకోవడంలో అత్యంత కీలకంగా కృషి చేయడం జరిగిందన్నారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో పూర్వ విఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తీసుకోవడంలో కూడా సఫలీకృతం అవుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానాలలో ప్రధానమైన అంశాలలో పూర్వ విఆర్వోల సర్వీస్ ను పరిగణనలోకి తీసుకొని, కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు ఇవ్వాలని కార్యవర్గం తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీనరసింహులు, అసోసియేట్ అధ్యక్షులు చంద్రయ్య, పరమేశ్వర రావు, కోళ్ల శ్రీనివాస్, కోశాధికారి కొనబోయిన ప్రసాద్, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మధ్య గేట్ వద్ద ఫ్లై వోవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి..

- ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తర్వాత ప్రజలకు ఒరిగిందేమి లేదు
- నగరంలో ప్రధాన సమస్యలపై 29న నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తర్వాత ప్రజలకు ఒరిగిందేమి లేదని, 15 నెలల అధికారంలో పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఖమ్మం నగరంలో పలు ప్రధానమైన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గాంధీచౌక్, కమాన్బజార్ వీధులకు అనుసంధానంగా ఉన్న రైల్వే మొండిగేటును పూర్తిగా మూసివేశారని, ప్రభుత్వానికి మొండి గేటుపై ముందస్తు ఆలోచన లేదని ఆరోపించారు. జిల్లాలో ముగ్గురు మంత్రు లుండి జిల్లా కేంద్రానికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని తక్షణం మిని ఫ్లైవోర్ను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా పేదలకు రేషన్కార్డులు ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్మార్టు రేషన్కార్డు లు ప్రకటించి అమలు చేయలేదని ఆరోపించారు. ఖమ్మంలో అంతర్గత రహదారులు నిర్మాణం, ఇళ్ల స్థలాలు, ఆసరా పింఛన్లు పెంపు వంటి అనేక సమస్యలపై ఈనెల 29న ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఖమ్మంలో రాష్ట్ర మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. డిపో రోడ్డు, ఎన్ ఎస్ టి రోడ్డు, పీఎస్ఆర్ రోడ్డు తో పాటు నగరంలోని ఇరుకుగా ఉన్న పలు రోడ్లను వెడల్పు చేసి ట్రాఫిక్కు ఇబ్బందులేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరానికి బీజేపీ నాయకులు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా దొంగల తిరుపతిరావు, ఎంఏ జబ్బార్, ఎస్కే మీరా సాహెబ్, ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజీనేపల్లి శ్రీనివాసరావు , భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాముడి పేరుతో రాజకీయం చేస్తారు..

- కానీ రామ క్షేత్రాన్ని పట్టించుకోరు..!
- రాజ్యసభలో రైల్వే సమస్యలపై ధ్వజమెత్తిన ఎంపీ రవిచంద్ర



**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రాముడి పేరుతో రాజకీయం చేసే ఎన్డీఏ ప్రభుత్వం.. అదే రాముడు నడయాడిన భద్రాచల క్షేత్రంతో పాటు,తెలంగాణలోని రైల్వే సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత వద్దిరాజు రవిచంద్ర ఆరోపించా రు. సోమవారం రాజ్యసభలో బడ్జెట్లో రైల్వే శాఖకు కేటాయించిన నిధులపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన తెలంగాణ కు సంబంధించిన పలు రైల్వే సమస్యలను ప్రస్తావించారు. 'రఘుపతి రాఘవ రాజారామ్' అనే రాముడి కావ్యంతో చర్చను ప్రారంభించిన ఆయన దక్షిణ అయోధ్య గా పిలవబడే భద్రాచలం క్షేత్రానికి రైలు మార్గం అనుసంధానించే భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ దశాబ్దాల నుంచి కలగా ఉంటోందని, ఈ కల సాకారం కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని చెప్పారు. భద్రాచల క్షేత్రం ప్రాశస్త్యాన్ని గుర్తించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, జిల్లాల పునర్విభజనలో కొత్తగూడెం జిల్లాకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా నామకరణం చేసి రాముడి పై తనకున్న అపార భక్తిని చాటుకున్నారని గుర్తు చేశారు. రైల్వే ఆదాయానికి అధిక శాతం నిధులు సమకూరుస్తున్నా.. తెలంగాణ లో పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల కు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయడం లేదని వాపోయారు. ఉత్తర, దక్షిణ భారత దేశానికి ప్రవేశ ద్వారంగా ఉన్న ఖాజీపేటను రైల్వే డివిజన్ గా గుర్తించాలనే డిమాండ్ ఎప్పటినుంచో ఉందన్నారు. దక్షిణ మధ్య రైల్వేకు 48 శాతం ఆదాయం సమకూరుస్తున్న ఖాజీపేటను ప్రత్యేక డివిజన్ గా గుర్తిస్తే.. లాభదాయకంగా ఉంటుందని రవిచంద్ర ప్రస్తావించారు. సిద్దిపేట జిల్లాలో చిన్న కోడూరు రైల్వే స్టేషన్ మంజూరు, నిజామాబాద్, మంచిర్యాల, భద్రాచలం రోడ్ నుంచి తిరుపతికి నూతన రైలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లో రైల్వే మౌలిక సదుపాయాల కల్పన, నిర్మాణంలో ఉన్న రైల్ ఓవర్ బ్రిడ్జి పనుల వేగవంతం, కొత్త బ్రిడ్జిల మంజూరు, రైల్వే స్టేషన్లలో తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని రవిచంద్ర కోరారు.

**ఖమ్మం మధ్య గేటు వద్ద అండర్ పాస్ కు రైల్వే మంత్రి హామీ**

ఖమ్మం నగరంలోని రైల్వే మధ్య గేటు సమస్యకు శాశ్వత పరిష్కారానికి హామీ లభించింది. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం పార్లమెంటులో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసారు. మధ్య గేటు ప్రాధాన్యత, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, రెండు పట్టణ ప్రాంతాల కలయిక తదితర అంశాలపై ఆయన రైల్వే మంత్రికి సోదాహరణంగా వివరించారు. ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన మంత్రి మధ్య గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణం పై సాధ్యాసాధ్యలను పరిశీలించాలని రైల్వే ఉన్నతాధికారులకు సూచించారు. ఖమ్మం మధ్య గేటు సమస్య పై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రైల్వే శాఖ పై రాజ్యసభలో జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర మధ్య గేటు సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. కమాన్ బజార్, గాంధీ చౌక్ ప్రాంతాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలకు ప్రధాన మార్గమైన ఈ గేటు గడిచిన నాలుగు నెలలుగా మూసి ఉంచడం వల్ల వ్యాపార లావాదేవీలు స్తంభించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు వేగం పెంచి. తక్షణమే మధ్య గేటు ను వినియోగంలోకి తేవాలని కోరారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అక్కడ ఆర్వోబీ లేదా అండర్ బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించాలని ఎంపీ రవిచంద్ర పార్లమెంట్ లో రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.